
# తొలిచూపులోనే...

గొర్రెపాటి శ్రీను

మంచుతో తడిసిన మల్లెలు వెదజల్లుతుంటే భలే ముద్దొస్తాయి. చల్లగాలి చెలికాడు ముద్దాడుతుంటే తన్మయానికి లోనైన గులాబీలు అందంగా వికసిస్తూ తమ పరిమళాల్ని నలుదిశలా వ్యాపింపజేస్తుంటే.. భలే గమ్మత్తుగా అనిపిస్తుంది. చేమంతులు.. పొగడపూలు.. మరుమల్లెలు.. పూబంతులు ఇవన్నీ ప్రకృతిలోని అందాలు..





అద్భుతాలు. వీటన్నిటిని మించిన అద్భుత సౌందర్యం.. సుకుమార సోయగం సంధ్య స్వంతం.

సంధ్యను చూసిన తొలిక్షణంలోనే నా మనస్సుని తనకి 'అంకితం' చేశాను. తను పరిచయం అయిన తొలిక్షణాలు గుర్తొస్తే మనస్సు ఇప్పటికీ మాటల్లో చెప్పలేనంత ఆనందానికి లోనవుతుంది. ప్రపంచంలోని ఆనందం అంతా నా స్వంతమైనంత సంతోషంగా వుంటుంది.

* * *

చంద్ర బింబం లాంటి గుండ్రటి ముఖం... నవ్వితే గులాబీ రేకుల్లా విచ్చుకునే లేత అధరాలు.. సన్నగా మొనదేలిన సంపెంగ లాంటి ముక్కు... తళుక్కున మెరిసే ముత్యాల్లాంటి పలువరస.. కాటుక కన్నుల మాటున దాగిన కోటి కాంతులు వింతగా వెలుగులు చిందిస్తుంటే అల్లరిగా నవ్వే మీనాల్లాంటి నయనాలు.. వయ్యారంగా ఉయ్యాలూగినట్టూ ఊగే సన్నని నడుము.. ఎరుపు రంగు లంగా జాకెట్టుపై.. నీలిరంగు ఓణీతో నడిచి వొస్తున్న 'సంధ్య'ను చూస్తుంటే కొద్దిసేపు గుండె లయ తప్పింది.

ఉషోదయ సమయం.. దినకరుడు తూరుపుకొండల నడుమనుండి పైకి వస్తూ ప్రకృతి అంతటా అరుణవర్ణాన్ని పరుస్తుంటే.. పచ్చగా మెరుస్తున్న గడ్డిపూలపై సన్నగా మంచు కురుస్తోంది. ట్యూషన్‌కి టైం అయిందనుకుంటూ వడి వడిగా నడుచుకుంటూ వెళుతుంటే.. నా వేగానికి అడ్డుకట్ట వేస్తున్నట్లుగా ఎదురువచ్చింది తను.

తనని చూసి కొద్ది క్షణాలు నన్ను నేను మర్చిపోయి రెప్పవేయకుండా చూడసాగాను.

''ఎక్స్‌క్యూజ్ మి!'' అన్న పిలుపు విని పించి ఈ లోకంలోకి వచ్చాను.

''మీ పేరు'' తడబడుతూ అడిగాను.

''సంధ్య'' వీణ మీటినట్లుగా చెప్పింది.

మళ్ళీ తనే ''శ్రీరామ్ లెక్చరర్‌గారి దగ్గర నిన్ననే ట్యూషన్‌లో చేరాను'' అంటుంటే...

''ఓ అలాగా! శ్రీరామ్ మాస్టారు గారు కెమిస్ట్రీ చాలా బాగా చెబుతారు. నేను ఎంపిసి డిస్టింక్షన్‌లో పాస్ అవడానికి కారణం ఆయనే. నేను సెకండ్ ఇయర్ బి ఎస్సీ. మరి మీరు?'' అంటూ అడిగాను.

''నేను బి ఎస్సి ఫస్ట్ ఇయర్'' అంటూ పరిచయ పూర్వకంగా నవ్వింది.

ఇద్దరం ట్యూషన్‌కి చేరుకున్నాం. అదీ మా తొలి పరిచయం. కొద్దిరోజుల్లోనే తను నా 'బెస్ట్ ఫ్రెండ్' అయింది.

* * *

ఆరోజు ఉగాది పండుగ. అమ్మ మావిడాకులు తెమ్మంటూ నాన్నకి చెబితే.. ఆయన ఆ పని నాకు అప్పజెప్పారు. ''అలాగే'' అంటూ బయటకు దారి తీశాను సంధ్య వాళ్ళ ఇంటికి. తలంటుపోసుకున్నట్లుంది. జుట్టు ఎండకు ఆరబెట్టుకుంటోంది. దగ్గరగా వెళ్ళాను.

'' ఏం చేస్తున్నావ్ సంధ్య?'' నవ్వుతూ అడిగాను.

''ఆ! అంట్లు తోముతున్నాను. చూస్తే కనిపించడం లేదు. జుత్తు ఎండకు ఆరేసుకుంటున్నాను. అది సరేగాని ఇలా వచ్చావేంటి శరత్?''

''మా అమ్మాయిగారిని చూద్దామని'' అన్నాను మెల్లగా.

సరిగ్గా అర్థం కానట్లుంది '' ఏంటి?'' అంటూ కళ్ళెగరేస్తూ అడిగింది.

''మావిడాకుల కోసం వచ్చాను'' అన్నాను మాట మారుస్తూ.

మేమిద్దరం మాట్లాడుకుంటుంటే సంధ్య వాళ్ళ అమ్మ వచ్చింది. ''శరత్... ఉగాది పచ్చడి తీసుకో'' అంటూ ఉగాది పచ్చడి ఇచ్చింది.

ఉగాది పచ్చడి తిని... సంధ్య వంక చూస్తూ 'బాగుందాంటి' అన్నాను. ఆంటి నవ్వుకుంటూ అక్కడినుండి వెళ్ళిపోయింది.

''శరత్! నీకో విషయం తెలుసా.. ఆ పచ్చడి నేనే చేశాను'' అంది గర్వంగా.

''అందుకే మరీ చేదుగా వుంది. నిజం చెప్పాలంటే ఉగాది పచ్చడి అస్సలేం బాగోలేదు'' అన్నాను ఆటపట్టిస్తున్నట్లుగా.

'' ఏయ్.. నీ పని చెబుతానుండు'' అంటుంటే తనకి చిక్కకుండా పరుగెత్తి పెరట్లోని మామిడి చెట్టెక్కాను.

మావిచిగురు తిని పరవశించిన కోయిలమ్మ.. కొమ్మల మాటున దాగి 'కుహు..కుహు' అంటూ కమ్మగా కూస్తోంది... నాలోని ప్రేమని తట్టిలేపుతూ!

సంధ్య ఆలోచనలు, ప్రవర్తన, తన మంచి మనస్సు... ఉన్నతమైన వ్యక్తిత్వం నాకు ఎంతగానో నచ్చాయి. అందాన్ని మించిన ఆత్మసౌందర్యం సంధ్యలో చూశాను.

నేను తనని ప్రేమిస్తున్న సంగతి ఇప్పటి వరకూ తెలియజేయలేదు.

* * *

సంధ్య, నేను పార్కులో పక్క పక్కనే కూర్చున్నాము.

నేను తన భుజం మీద చేయి వేశాను. నా

## ప్రియాంక ఆరోగ్య సూత్రాలు

'నాకు ఆలస్యంగా లేచే అలవాటు. దాంతో నా బ్రేక్‌ఫాస్ట్ కూడా కారులోనే ముగిస్తున్నాను. షూటింగ్‌ల్లో బిజీగా వుండడం వల్ల టైం వుండటం లేదు. నేను టీ, కాఫీ, కూల్ డ్రింక్స్ తీసుకోను. నాకు మాంసమంటే బాగా ఇష్టం. ఈమధ్య తగ్గించాను. కూరగాయలు తినడం అలవాటు చేసుకుంటున్నాను. పాలకూర, టమోటా, క్యారట్‌లతో చేసిన జ్యూస్ తాగడానికి చేదుగా వున్నా చర్మానికి చాలా అందాన్ని తెస్తుంది. నాకు సిగరెట్ అలవాటులేదు. ఎప్పుడైనా రెడ్‌వైన్ తాగుతాను. ఎక్సర్‌సైజులు చేయడం నాకిష్టముండదు. సెలవు రోజుల్లో నాలుగైదు గంటలు నృత్యం చేస్తానంతే!

గుండెలపై తల ఆనించి... ''శరత్! మీ స్నేహం.. ప్రేమ పొందడం నిజంగా నా అదృష్టం'' అంది.

''అదృష్టం నీది కాదు.. నాది! ఇంతటి సౌందర్యరాశి నాకు ప్రేయసిగా దొరకడం నా జన్మజన్మల అదృష్టం'' అంటూ ఆప్యాయంగా తల నిమిరాను.

''మీ సమక్షంలో నా జీవితం ఎప్పుడూ ఇలాగే ఆనందంగా గడవాలి''

''ఓకే. అలాగే జరుగుతుంది'' అంటూ భుజాలపై వున్న చేతిని కాస్త కిందగా జరుపుతుంటే .. ''ఏయ్...'' అంటూ నా చేతిని ఆపింది.

''మీనాల్లాంటి నీ కళ్ళని చూస్తుంటే తెగ ముద్దొస్తున్నావు'' అంటూ తల దగ్గరగా తీసుకుని కళ్ళపై అంటీ అంటనట్లుగా ముద్దిచ్చాను. బుగ్గలపై ఎర్రగా కంది.. కెంపులు చేరినట్లుగా వింతగా మెరుస్తున్నాయి. పెదవులు సన్నగా కంపిస్తున్నాయి. సంధ్యనలా దగ్గరగా చూస్తోంటే.. నాలోనూ ఏదో తెలియని అలజడి ప్రారంభమయింది.

సాయంత్ర సమయం.. వాతావరణం ఆహ్లాదకరంగా వుంది.

చల్లని గాలి రివ్వున సంధ్యని తాకుతూ వెళుతుంటే... కురులు అందంగా కదులుతున్నాయి.

వాటిని చేత్తో సవరించుకుంటూ ''ఏంటలా వింతగా చూస్తున్నారు'' అడిగింది.

''నువ్వెంత అందంగా వున్నావు సంధ్య! బ్రహ్మదేవుడు ఎంతో ఏకాగ్రతగా నిన్ను మలిచి వుంటాడు'' అంటూ మెచ్చుకుంటూ.. నా పెదవుల్ని ఎర్రగా మెరుస్తున్న తన బుగ్గలపై చేర్చి ముద్దుగా ముద్దిచ్చాను.

''ఏయ్! ఏంటీ చిలిపి పనులు. ఏదో ముఖ్య విషయం చెప్పాలని నన్ను పార్కుకి పిలిచి అదేంటో చెప్పకుండా టైంపాస్ చేస్తావా?'' అంటూ నావైపు వేలు చూపించింది చిరుకోపంగా.

''సారీరా. ఆ ముఖ్య విషయం ఏంటంటే..?''

''చెప్పండి''

''నేను బి. ఎస్సీ ఫస్ట్ క్లాస్‌లో పాసయ్యాను''

''ఓ కంగ్రాట్స్...'' అంటూ తన పెదవులని నా పెదవుల కేసి తీసుకువచ్చి.. సూటిగా కళ్ళలోకి చూస్తూ ప్రేమగా నా పెదవులతో జతకలిపింది. ముద్దులోని మాధుర్యాన్ని ఆస్వాదిస్తూ... మరోప్రక్క నా చేతులని నడుముపై వుంచి నొక్కుతూ... అక్కడి నుండి 'నాభి' పైకి జరిపి పాలమీగడ లాంటి మెరుపుతో మెత్తగా వున్న ప్రదేశాన్ని తాకుతుంటే... ఆ మధుర స్పర్శకు నా శరీరం పరవశమైపోతోంది. తనూ మధురానుభూతికి లోనవుతూ నన్ను తన హృదయం కేసి హత్తుకుంది.

కొద్ది క్షణాల తరువాత ''ఏయ్! కాస్త చేతి పని ఆపు'' అంటూ నా చేయి పట్టుకుంటూ మధువులూరుతున్న అధరాలని దూరం చేసింది.

''అహ.. తొలిముద్దు ఇంత తీయగా.. మధురంగా వుంటుందా?'' అనుకుంటూ తన్మయంతో పరవశిస్తుంటే..

''ఒరేయ్ శరత్ నిద్రలేవరా'' అంటూ బామ్మ నిద్రలేపింది. కమ్మని కల చెదరగొట్టిందని బామ్మ మీద పట్టలేనంత కోపం వచ్చింది.

బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటూ.. ఆవులిస్తూ వరండాలోకి వస్తూంటే.. పేపరు చదువుతున్న నాన్నగారు...

''శరత్! నీకు డిగ్రీలో సెకండ్ క్లాస్ వచ్చింది'' అన్నారు.

నాకు ఆశ్చర్యం వేసింది. నాన్నగారు చెప్పిన మాటలు నమ్మశక్యంగా అనిపించలేదు. పేపర్లో నా నెంబరు వెదికాను. నాన్నగారు చెప్పిన విషయం నిజమే. ఈమధ్య చాలాకాలంగా సంధ్య ధ్యాసలో పడి చదువును అశ్రద్ధ చేశాను. దాని ఫలితమే ఇదనుకుంటూ నిరాశగా బయటకు బయలుదేరాను.

''శరత్! నీకీ విషయం తెలుసా? సంధ్య వాళ్ళ నాన్నగారికి వేరే వూరు ట్రాన్స్‌ఫర్ అయిందట. రెండు రోజుల్లో వెళ్ళిపోతున్నారట'' చెప్పాడు గంగాధర్.

వెంటనే పరుగు లాంటి నడకతో సంధ్య వాళ్ళ ఇంటికి చేరుకున్నాను.

అదే విషయం తనని అడిగితే ''అవును'' అంది కూల్‌గా.

నా గుండెల్లో ఒక్కసారిగా అగ్నిపర్వతం బద్దలైనట్లుగా అనిపించింది.

''ఐ లవ్ యూ సంధ్య!'' మనస్సు మూగగా నాతో చెబుతోంది తనతో చెప్పమన్నట్లుగా.

కాని మాటలు గొంతు దాటి రాలేదు.

తన స్నేహం.. చిరునవ్వు.. స్వచ్ఛమైన మనస్సు తోడులేని జీవితం వ్యర్థంగా అనిపించింది. మనస్సంతా దిగులు అలుముకుంది.


నేను తనని ప్రేమిస్తున్నాను. తనే లోకంగా జీవిస్తున్నాను. తనులేని జీవితం ఊహించాలంటే కష్టంగా వుంది. సంధ్యకి నాపై ఎలాంటి అభిప్రాయం వుందో? ఇప్పటి వరకూ కనీసం తెలుసుకునే ప్రయత్నం కూడా చేయలేదు నేను. కాని ఒకటి మాత్రం నిజం... తనకి నేనంటే ఇష్టం.

ఇలా నా ఆలోచనలు సాగుతుంటే...

''శరత్!'' అంటూ సంధ్య పిలుస్తోంది.

''ఊ'' అన్నాను అప్రయత్నంగా.

''మేము రెండు రోజుల్లో హైద్రాబాద్ వెళ్ళిపోతున్నాము. మా నాన్నగారికి ప్రమోషన్ వచ్చింది. హెడ్ ఆఫీస్‌కి ట్రాన్స్‌ఫర్ చేశారు. నీవంటి ఓ మంచి స్నేహితుడ్ని



# దారి

ఏ ఊరు వెళ్లాలన్నా ఏ జాతర చూడాలన్నా
ఒకప్పుడు మనకు గట్లు దారి చూపేవి
ప్రతిగట్టు మన పాదాలను పట్టి
ఆప్యాయంగా ముద్దు పెట్టుకునేది
దోవలో కాలువలు కన్నతల్లిలా
మన పాదాల్ని స్పృశించి నిలువెల్లా
మనలో నూతన చైతన్య దీప్తి నింపేవి
ఆ పుట్ట దాటి ఆ చెట్టు దాటి
ఆ గుట్ట దాటితే ఫలానా చెరువు
అదీ దాటితే ఎంత
రెండు అంగల్లో చేరనా ఫలానా వూరు
ఎంత భరోసాగా వుండేది మనకి
మన కాళ్లమీద ఆ గట్టు మీద
ఎంత నమ్మకం వుండేది మనకి
ఇప్పుడు ఆ గట్టూ చెట్టూ పుట్టా
అన్నీ అక్కడే వున్నయ్
మనమే వాటిని వెలివేశాం
మన కాళ్ల మన ప్రమేయం లేకుండానే
మాయల ఫకీరు వెనక వెళ్లే శునకంలాగ
పాము చర్మంలా మెరిసే రహదార్ల వెంట
పరుగులు తీశాయి.
మనమంతా వాహనాలమీద
సర్రున పాక్కుంటూ పోతుంటాం
ఏవూరన్నా ఎక్కడికన్నా
దూరంతో పని లేదు మరి
అంతా నిమిషాలూ గంటలూ
అవే లెక్కలు మనకి
నాకు మాత్రం గుండె తరుక్కు పోతుంది
ఆ గట్టు తమ్ముడి గుండె చప్పుడు వినాలనీ
ఆ మట్టి వాసన మనసారా పీల్చాలనీ
ఆ చెట్టు చెల్లెల్ని ఆప్యాయంగా తట్టాలనీ
ఆ చెల్లి నీడలో కాసింత సేదతీరాలనీ
ఆ కాలువ తల్లి ఒడిలో కమ్మగా జలక మాడాలనీ
ఆ తల్లితో నా కష్ట సుఖాలు చెప్పుకోవాలనీ

\- బద్ది నాగేశ్వరరావు

దూరం చేసుకోవాలంటే బాధగా వుంది. ఓ చిన్న మాట అడుగుతాను.. చెబుతారా?'' సూటిగా నా కళ్ళలోకి చూస్తూ అడిగింది.

''....''

''నేను వెళ్ళిపోయాక.. మీకెప్పుడైనా నేను గుర్తుకు వస్తానా?''

తను అడిగిన ప్రశ్నకి ఏం సమాధానం చెప్పాలో అస్సలు ఎలా సమాధానం చెప్పాలో అర్థం కాలేదు. తనని నేను మర్చిపోతే కదా గుర్తు చేసుకునేది. సంధ్య పరిచయం అయిన నాటినుండి నా ఆలోచనలు.. ఊహలు అన్నీ తన చుట్టే పరిభ్రమిస్తున్నాయి. సంధ్య దూరంగా వున్న సమయంలో ఎన్నో కబుర్లు తనతో చెప్పాలనుకుంటాను. అదేంటోగాని.. తను దగ్గరగా వున్న సమయంలో మాటలే మర్చిపోయినట్లుగా మౌనాన్నే ఆశ్రయిస్తాను.

సంధ్య అడిగిన ప్రశ్నకి సమాధానంగా కళ్ళ నిండా ప్రేమని నింపుకుని ఆరాధనగా చూశాను.. మాటల్లో వ్యక్తపరచలేని ప్రేమని కళ్ళతో తెలియజేస్తూ!


తను సంతోషంగా నవ్వింది. నేనూ తన నవ్వులతో శృతి కలిపాను.

వాళ్ళు హైద్రాబాద్ వెళ్ళే రోజు...

తనకి నేను గిఫ్ట్‌గా అందించిన 'ఆటోగ్రాఫ్ బుక్' అపురూపంగా చూసుకుంటూ... ''థాంక్స్'' అంటూ చేయి ముందుకు చాపింది. నేను 'షేక్ హ్యాండ్' ఇస్తుంటే..

''సీయూ..బై'' అంటూ అక్కడి నుండి వెళ్ళిపోయింది. తను వెళ్ళిన దిశగానే చూస్తుండిపోయాను.. కనుమరుగయ్యేవరకు!

* * *



## మంచి ఫిజిక్ కావాలంటే...

అమ్మాయిలకు మత్తెక్కించే బాడీ బిల్డర్ జాన్ అబ్రహాం. చక్కటి బాడీ షేప్ కావాలంటే ఏం చేయాలో చెబుతున్నాడు.

* రోజుకి 45 నిముషాలపాటు ఎక్సర్‌సైజ్ చేస్తాను

* సూర్యుడికంటే ముందు నిద్రలేచి నాలుగైదు మైళ్లు ట్రెడ్‌మిల్‌పై పరిగెడతాను

* తరువాత వెయిట్‌లిఫ్టింగ్. వెయిట్స్ చాలా ఎక్కువ వేసుకుంటే కండరాల కణాలు దెబ్బతింటాయి.

* ఎక్సర్‌సైజ్ తరువాత 20 నిముషాలు విశ్రాంతి తీసుకుని బ్రేక్‌ఫాస్ట్ తీసుకుంటాను. ఎక్కువగా శాఖాహారమే.

* మీకిష్టమైంది తినండి. కాని కొంచెం కొంచెం తినండి. జీర్ణక్రియ సులభంగా జరిగి ఆరోగ్యంగా వుంటారు.

* మీ శరీరాన్ని మీరు ప్రేమిస్తే, ప్రపంచాన్ని ప్రేమించగలరు.

---

రెండు సంవత్సరాల తర్వాత..

''ఒరేయ్ శరత్! పెళ్ళి చూపులకి మనం గుంటూరు వెళుతున్నాం'' అన్నారు నాన్నగారు.

పెళ్ళి చూపులకి వెళ్ళడం నాకు ఇష్టం లేదు. అలాగని నాన్నగారి మాటకి ఎదురుచెప్పలేను. మౌనంగా వాళ్ళని అనుసరించాను.

ఇంట్లోకి అడుగు పెడుతుంటే.. 'ఘల్లు... ఘల్లు' మంటూ గజ్జెల శబ్దం.. పరిచయం వున్న స్వరంలా.

అప్పుడే బయటకు వస్తున్న సౌందర్య రాశిని చూస్తూ పెదవులు అప్రయత్నంగా విచ్చుకున్నాయి సంధ్య అని పిలుస్తూ.

మమ్మల్ని చూసి తడబడుతూ ఏదో పని వున్నట్లుగా లోపలికి వెళ్ళి.. కిటికీలోంచి నన్ను చూస్తూ అల్లరిగా నవ్వుతోంది కళ్ళతో.

నా సంతోషానికి అవధుల్లేవు. పట్టరాని ఆనందంతో ఎగిరి గంతెయ్యాలనిపించింది. కాని సభ్యతగా వుండదని ఆగిపోయాను.

* * *

మా పెళ్ళిచూపులు జరిగిన రెండు నెలలకి మా వివాహం అయింది.

తొలిరాత్రి పాలగ్లాసుతో సిగ్గు.. సిగ్గుగా అడుగులో అడుగేసుకుంటూ మెల్లగా నడుచుకుంటూ వస్తోంది సంధ్య.

నేను ఎదురు వెళ్ళి మంచం దగ్గరకి నడిపించుకు వచ్చాను.

మంచం మీద ఆని.. ఆననట్లుగా కూర్చుని నేల చూపులు చూస్తోంది.

''హలో ఫ్రెండ్ ఇటు చూడు! హబ్బో అమ్మాయి గారికి సిగ్గుపడటం కూడా వచ్చే. ఏయ్ అమ్మాయ్.. మీ అమ్మా నాన్నలతో చెప్పి మన మ్యారేజీ విషయం మా నాన్నగారితో మాట్లాడించావట.. నిజమేనా? ఈ హీరో నీకు అంతగా నచ్చాడా? నన్ను మించిన వాడు నీకు ఎవరూ దొరకలేదా?'' అన్నాను ఆటపట్టిస్తున్నట్లుగా.

''దొరికాడుగా'' అంది మెల్లగా నా దగ్గర నుండి దూరంగా జరుగుతూ.

''ఎవరు?'' ప్రశ్నించాను ఆసక్తిగా.

''అదిగో అటు చూడండి'' అంటూ వేలు చూపింది. తను వేలు చూపిన దిశగా చూశాను.

అద్దంలో నా ప్రతిబింబం.

''ఓహ్.. అంటే ఆ హీరో నేనేనన్నమాట. ఐ యామ్ సో లక్కీ'' అంటూ మృదువైన తన చేతిని నా హృదయంపై పెట్టుకుంటూ.. తన కళ్ళలోకి అభినందనా పూర్వకంగా చూశాను.

తను నా హృదయసవ్వడిని వింటూ ''మీ హృదయ స్పందనలో నా పేరు వినిపిస్తుందేంటి?'' అంటూ అడిగింది.

కౌగిలించుకుంటూ పెదవుల్ని అందుకున్నాను.

సుధలూరుతున్న అధరాలు అమృతాన్ని అందిస్తుంటే తొలిముద్దులోని తీయదనాన్ని ఆస్వాదిస్తూ చీర కుచ్చిళ్ళలో చేయివుంచి మెల్లగా చీరను లాగేసి ప్రక్కకి విసిరాను.

తనపై చేరి పెదవులతో అందిన చోటల్లా ముద్దిస్తూ.. వక్షస్థలంపై చేరాను.

ఎత్తైన ఆ ద్వయం పూలగుత్తిలా మెత్తగా నా బరువును మోస్తుంటే.. తన మెడవొంపులో ముద్దిచ్చాను.

''నేనో విషయం చెబుతాను. నువ్వేమీ ఫీల్ అవకూడదు'' అన్నాను.

''చెప్పండి'' అంది.

''చెప్పిన తరువాత నువ్వు సీరియస్ అవకూడదు. అలాగైతేనే చెబుతాను''

అలాగే అన్నట్లుగా కళ్ళతోటే సైగ చేసింది.

''నాకో అందమైన గర్ల్‌ఫ్రెండ్ వుంది'' అన్నాను.

నా మాటలకు అవాక్కయినట్లుంది.

''ఆ!'' అంటూ లేచి కూర్చుంది.

''ఎవరు ఆ అమ్మాయి?'' అంది నిలదీస్తున్నట్లుగా. కోపంతో మొహం ఎర్రగా కందిపోయింది.

''అదిగో ఆ అమ్మాయే నా గర్ల్‌ఫ్రెండ్'' అంటూ గోడకేసి చూపించాను.

అటుకేసి చూసి అర్థం కానట్లు నావైపు చూసింది.

''అటుకాదు.. ఇటు'' అంటూ చూపించాను.

'బ్రా'తో నిండైన వక్షాలతో తనని.. తనకి అతి సమీపంగా అర్ధనగ్నంగా నన్ను అద్దంలో చూసుకుని.. సిగ్గుతో నవ్వుకుంటూ...

''యూ... నాటీ'' అంటూ నా గుండెలపై మెల్లగా కొడుతూ... లైట్ ఆఫ్ చేసి.. నన్ను తనపైకి లాక్కుంది తమకంగా.

నేను మత్తుగా సంధ్యను ఆక్రమించుకుంటుంటే...

మా మధ్య జరుగుతున్న శృంగార యుద్ధాన్ని కిటికీలోంచి తొంగిచూడలేక పున్నమిచంద్రుడు మబ్బుల పక్కకి తప్పుకున్నాడు.